MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 4-05-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# సంకేపల్లిలో నీటికీ కరువు.

- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోనిదపంచాయతీ సెక్రెటరీ నరహరి
- సెక్రటరీ తీరుతో గ్రామంలో పలు సమస్యలు
- ఎస్‌బిఎం నిధులు సైతం అందకుండా చేసాడు

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి



ఎండాకాలం రావడంతో గ్రామాలలో నీటి కష్టాలు మొదలయ్యాయి. అసలే గ్రామాలలో పాలన లేక ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. ఉన్న గ్రామ పంచాయతీ సెక్రటరీలు వారు ఇష్టం వచ్చినట్టు వ్యవహరించడంతో ప్రజల కష్టాలు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.సంకేపల్లి గ్రామంలో ఒకటవ వార్డుకు సంబంధించి నీటి కష్టాలు గురించి పంచాయతీ సెక్రెటరీ నరహరికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నరహరి తనకు నచ్చిన విధంగా ఉంటాడు అని ఏదైనా సమస్య గురించి చెబితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని కొడితే కొట్టండి అని అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడు అని గ్రామస్తులు అంటున్నారు.

2లో



## పలుగు, పారా పట్టి ఇంకుడుగుంత తవ్విన భద్రాద్రి కలెక్టర్

తట్ట ఎత్తిన అదనపు కలెక్టర్.

ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టేందుకే ఇంకుడు గుంతలు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.

2లో

## వాటర్ పైపులైన్‌లను పర్యవేక్షించిన గోకరి సురేష్ గౌడ్ , జలమండలి మేనేజర్ శ్రీనివాస్

గండిపేట్(క్రైం మిర్రర్): మంచినీటి పైపులైన్‌ల వ్యవస్థను మరింత అభివృద్ధి పరిచి ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. 18వ డివిజన్‌లోని ఓంనగర్ కాలనీలోని పోచమ్మ దేవాలయం మెయిన్ రోడ్డు నుంచి హెచ్ఎండబ్ల్యుఎస్ వాటర్ డిపార్ట్‌మెంట్ మేనేజర్ శ్రీనివాస్‌తో కలిసి పర్యటించారు. రోడ్డు వేయించడం జరుగుతుందని కాబట్టి వాటర్ పైపులైన్లు పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం...!

- గతంలోని లోపాల వల్లే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చింది..!
- కొత్త చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలన్న ఎమ్మెల్యే...!
- నవాబ్ పేటలో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు...!
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే..కలెక్టర్...!
- భూ సమస్య కోసం రైతులు ఆఫీసుల చుట్టూ తిరగకుండా ఈ చట్టం దోహదపడుతుంది..!
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...!

2లో

# పలుగు, పారా పట్టి ఇంకుడుగుంత తవ్విన భద్రాద్రి కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :** బూర్గంపాడు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పలుగు పారా పట్టి ఇంకుడు గుంత తవ్వారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బూర్గంపాడు మండలం బూర్గంపాడులో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా జల్ స%శీ%చెయ్ జెన్ భాగీ దారి లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం, వసతి గృహాలు, ఆసుపత్రులు మరియు పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెప్పడమే కాకుండా వెంటనే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పలుగు పారా పట్టి స్వయంగా కలెక్టర్ ఇంకుడు గుంతని తవ్వడం ప్రారంభించారు. కలెక్టర్ వెంట ఉన్న స్థానిక సంస్థలు కలెక్టర్ విద్యా చందన మరియు అధికారులు తట్టలతో మట్టి ఎత్తిపోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంకుడు గుంతల నిర్మాణానికి వేసవినే మంచి తరుణం అని, ఈ కాలంలో తవ్వకుంటే వర్షాకాలం నాటికి నీటిని భూమిలోకి ఇంకించవచ్చు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పట్టణాలు, గ్రామాల్లో ఇంట్లో ఇంకుడుగుంత తవ్వుకుంటే మంచిది అని అన్నారు. ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టాలంటే ఇంకుడు గుంత తప్పని సరిగా నిర్మించాలి అన్నారు. ఇంకుడు గుంత యొక్క కొలతలు ఒకటి మీటర్ వెడల్పు ఒక మీటర్ పొడవు మరియు ఒక మీటర్ లోతు తో ఒక గుంటను తీసి అందులో అందుబాటులో దొరికే శిథిలాల వ్యర్థాలు మరియు చిన్న చిన్న రాళ్ళను నింపితే సరిపోతుందన్నారు.పాఠశాల ప్రాంగణం అంత పరిశీలించి పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల భవనం ఎక్కడైనా లీకేజీ ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఒక డార్మెటరీ హాలు మరియు రెండు తరగతి గదులు జన్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సిపిఓ సంజీవరావు ను ఆదేశించారు. ఇంకా ఏమైనా పాఠశాలల్లో చేయవలసిన మరమత్తులు, పరిష్కరించాల్సిన సమస్యలను నివేదిక అందించాలని పాఠశాల తరఫున ప్రారంభం నాటికి అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించినందుకు గాను ప్రిన్సిపల్ గీత జ్యోతి నీ కలెక్టర్ అభినందించారు. బూర్గంపాడు మండల పర్యటనలో భాగంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాల, మరియు జూనియర్ కాలేజ్, మొరంపల్లి బంజర లోని %ూ.ఎ.జ% సెంటర్, నాగినేని ప్రోలు లోని హై స్కూల్ మరియు అంగన్వాడీ సెంటర్లను కలెక్టర్ స్వయంగా పలుగు, పారా పట్టి ఇంకుడు గుంతను తవ్వి అందరిని ప్రోత్సాహించారు . అనంతరం కలక్టర్ నాగినేనిప్రోలు పంచాయతీలోని నర్సరీని పరిశీలించి మరియు లక్ష్మీపురంలోని ఉపాధి హామీ ద్వారా మునగ సాగును కూడా పరిశీలించి చాలా బాగుందని మెచ్చుకున్నారు. సారపాక లోని పాఠశాల పిల్లల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రం ని పరిశీలించి మే నెల చివరి నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం...!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భూభారతి చట్టంతో రైతులకు ఏంతో మేలు జరుగుతుందని,అన్ని రకాల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శనివారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన సదస్సును నవాబుపేట తహసిల్దార్ జయరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కలెక్టర్ ప్రతీక్ జైన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్,నిషేధిత భూములు, ఆర్ఓఆర్‌లో మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభంగా పరిష్కారం అవుతాయని చెప్పారు.ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని వివరించారు. భూ సమస్యలు పరిష్కారమైతేనే రైతు బీమా,రైతు భరోసా, రుణ మాఫీ ఇతర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని చెప్పారు.ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు.ధరణి లో ఉన్న లోపాలను సరిదిద్ది ఇబ్బంది పడుతున్న ప్రజలకు న్యాయం చేయడానికి ఈ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ఎంతగానో ఉపయోగపడుతుందని



చెప్పారు.రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అందుకు సీఎం రేవంత్ ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకూడదనే ఉద్దేశ్యంతో భూమికి భూదార్ సంఖ్య కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని,దీనివల్ల భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. భూ హక్కుల రికార్డుల్లో ఏమైనా తప్పులు ఉంటే, భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్,ఆర్డీవో వాసుచంద్ర,పీఏసీఎస్ రాం రెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ బల్వంత్ రెడ్డి,మాజీ ఏఎంసీ చెర్మన్ ప్రశాంత్ గౌడ్,డైరెక్టర్లు,నర్సింహా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఖదీర్, లింగం,మాజీ సర్పంచులు, నాయకులు,నాగిరెడ్డి,ఆనంద్ రెడ్డి, ప్రభాకర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంకేపల్లిలో నీటికీ కరువు.

కేంద్ర ప్రభుత్వం పేదవారికి బాత్రూంలు కట్టుకోవడానికి స్వచ్ఛ భారత్ మిషన్ కింద 12000 ( పన్నెండు వేలు)ఇచ్చింది. అయితే కొంతమందికి నిధులు రావటం ఆలస్యం అయ్యింది. ఘత నెలలో వారికి నిధులు వస్తే అలాంటి వారు ఈ ఊరిలో ఎవరు లేరు అని వెనక్కి పంపడంతో లబ్ధిదారులు మీడియాను ఆచరించారు. దీనిపై చర్యలు తీసుకుని మా డబ్బులు మాకు ఇచ్చేలా చేయమని ప్రాదేయపడ్డారు. నరహరి తీరు వల్ల గ్రామంలో చాలా సమస్యలు వస్తున్నాయని అని ఇప్పటికైనా సెక్రెటరీ నరహరి పైన పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి అని, మమ్మల్ని నీటి కష్టాలనుంచి కాపాడండి అంటూ పై అధికారులను గ్రామస్తులు వేడుకుంటున్నారు.



# మణికొండలో టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్ సేవలు ప్రారంభం

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ మర్రిచెటు కూడలిలో ఉన్న బస్టాప్ వద్ద టీజీఎస్ఆర్టీసీ వారి లాజిస్టిక్స్(కొరియర్, పార్సిల్స్, కార్గో) కేంద్రాన్ని ప్రారంభించారు. రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ ప్రజలందరూ ఆర్టీసీ వారిచే ప్రారంభమైన ఈ సేవలను, కొరియర్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, ఆర్టీసీ అధికారులు ఏటీఎం పాల్ డిఎంవి రమేష్ ఏజెంట్ రమేష్ గౌడ్ నాయకులు రవికాంత్‌రెడ్డి, కిరణ్‌కుమార్, ముత్యాలు, అహ్మద్ షా ఖాన్, రాజేష్, శ్రీనివాస్, రాఘవరెడ్డి, ఇందిరా, ఆనంద్, మధు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణం కోసం తనవంతు ఆర్థిక సహకారం చేసిన సీనియర్ పాత్రికేయులు మేకల దామోదర్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** కేశంపేట్ మండలం పుట్టగొని గూడలో సీనియర్ పాత్రికేయులు దర్శనాల ఇంద్రసేనకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం తన వంతు సహాయంగా రాజేంద్రనగర్ మండల జర్నలిస్టు సంఘం అధ్యక్షులు మేకల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.25 వేలు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శనివారం ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఇంటి పునాదుల కోసం మేకల దామోదర్ రెడ్డి తనవంతుగా రూ.25 వేలు అందజేశారు.భవిష్యత్తులో ఇంద్రసేనకు ఆర్థికంగా అండగా ఉంటామని జర్నలిస్టు మిత్రులు ఇంద్రసేనకు హామీ ఇచ్చారు.ఇల్లు పూర్తిఅయ్యే వరకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.అవసరం అయితే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి త్వరగా ఇందిరమ్మ పథకం కింద ఇల్లు పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం భీమయ్య ,మెక్కొండ ప్రేమ్ రాజ్,బుడిగెల బాబురావు,వర్కాల చందు,గద్దె యాదగిరి,కోరని మహేష్,తదితరులు పాల్గొన్నారు



# కల్వచర్లలో దారుణ హత్య మహిళను ఇటుకతో కొట్టి చంపిన వైనం

మద్యం మత్తులో ఘటన..



**పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ న్యూస్:** రామగిరి, మే 03: రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో శుక్రవారం రాత్రి మహిళ దారుణ హత్య గురైంది. మహిళను సిమెంట్ ఇటుకతో తలపై కొట్టి దారుణంగా చంపిన ఘటన జిల్లాలో సంచలనం రేపింది. మద్యం మత్తులో నిందితుడు మహిళను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథన ప్రకారం.. మంచిర్యాల జిల్లా ఐబీ తాండూర్‌కు చెందిన మోటం- తూర్పాటి సమ్మక్కను పత్తి కనకయ్య అనే వ్యక్తి హత్య చేసినట్లు తెలిపారు. మృతురాలు సమ్మక్క కల్వచర్లలోని బంధువుల ఇంటికి రాగా, శుక్రవారం రాత్రి కనకయ్య అనే వ్యక్తి మద్యం మత్తులో సమ్మక్కతో గొడవ పడి ఇద్దరి మధ్యన మాట మాట పెరిగి క్షణికావేశంలో కనుకయ్య సిమెంట్ ఇటుకతో సమ్మక్క తలపై మోది హత్య చేసినట్లు తెలుస్తోందన్నారు. ఇరువురు కలిసి రోజు చిత్తు పేర్లను ఏరుకుంటూ బేరం నిర్వహిస్తారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు హత్యకు పాల్గడిన నిందుతుడు పరార్ లో ఉన్నట్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పె ద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.. కాగా మృతురాలు సమ్మక్కకు భర్త లేక పోవడంతో కనకయ్యతో కలిసి ఉంటున్నట్లు సమాచారం ఉందని ఆమెకు ముగ్గురు పిల్లలుండగా, కనకయ్యకు భార్య, పిల్లలు ఉన్నారని తెలిపారు. ఈ హత్యకు గల కారణాలపై సమగ్ర విచారణ చేస్తున్నట్లు ఎస్సై చంద్రకుమార్ పేర్కొన్నారు.

# విద్యార్థి భరత్ లక్ష్యం సాధించేవరకు అండగా ఉంటా

పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన భరత్ కు కలెక్టర్ అభినందనలు



**సంస్థాన్ నారాయణపుర్, మే 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని కంకణాలగూడెం గ్రామపంచాయతీ శేరిగూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్ర చారి విద్యార్థి ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు దత్తత తీసుకొని విద్యార్థి చదువు కోసం అండగా ఉండి పదవ తరగతి ఫలితాలు విడుదలైన సందర్భంగా 73% మార్కులతో ఉత్తీర్ణత పొందిన భరత్ చంద్ర కుటుంబాన్ని శనివారం రోజున ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో సహా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి భవిష్యత్తులో కూడా నీ లక్ష్యం సాధించేవరకు అండగా ఉంటానని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చి విద్యార్థికి అభినందనలు తెలిపారు. అనంతరం ఐదువేల రూపాయలు నెల సరిపడ నిత్యవసర సరుకులను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వాహనాన్ని దగ్ధం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.

**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):-** గుర్తు తెలియని వ్యక్తులు టూ వీలర్ వాహనాన్ని దగ్ధం చేసిన ఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని కిష్టరాయినిపల్లి గ్రామానికి చెందిన మోర శ్రీరాములు లారీ డ్రైవర్ గా పని చేస్తున్నాడు.. అతని టూ వీలర్ పల్సర్ అయిన టిఎస్05ఇఎస్6181 వాహనాన్ని గ్రామపంచాయతీ ముందు పార్క్ చేసి నిద్రిస్తుండగా, సుమారు అర్ధ రాత్రి 1:10 నిముషాల ప్రాంతంలో, మోర శ్రీరాములు తండ్రి రామచంద్రం బహిర్భూమికి వెళుతుండగా, పల్సర్ బైక్ తగలబడుతూ ఉండగా చూసి తన కొడుకుని నిద్ర లేపగా, అప్పటికే బైక్ పూర్తి స్థాయిలో తగలబడిపోయిందని, పిర్యాదుదారుడు చింతపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇచ్చారు.. పిర్యాదు తీసుకున్న ఎస్ఐ యాదయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు.. విచారణ చేపట్టి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు..



# కలెక్టర్ ను విమర్శించడం సరికాదు



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని గొల్లగూడెంలో ఇసుక క్వారీ నిర్వహణ కోసం పెసా గ్రామ సభ ఏర్పాటు పై రమణక్కపేట గ్రామానికి చెందిన కొంతమంది బీఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్, మంత్రి సీతక్కను విమర్శించడం సరికాదని రమనక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కొంకతి సాంబశివారావు అన్నారు. శనివారం రమణక్కపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కొంకతి సాంబశివారావు మాట్లాడుతూ రెండు గ్రామాల మధ్య వున్న గొడవను కలెక్టర్ ఎంక్వైరి చేపిస్తున్నారని అలాగే భూభారతి,వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలపై అధికారులు నిమగ్నం అయి ఉంటే కావాలనే కలెక్టర్ పై బురద జల్లుతున్నారని అన్నారు. మంత్రి సీతక్కకు ప్రజల్లో వచ్చే ఆదరణ ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కావాలనే మంత్రి సీతక్కపై పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్,మంత్రి పై ఆరోపణ చేసే వారు తమ స్థాయి ఏంటో తెలుసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు పిఆర్వో గా పాషా ఏకగ్రీవం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు 2009 -10 నుండి 2025 - 26 సంవత్సరం గాను క్లబ్ పిఆర్వోగా వరుసగా 16వ సారి ఎంఏ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్లబ్బు చేపట్టే సేవా కార్యక్రమాలపై విస్తృత పరిచినందుకు ఆయన ఈ ఎన్నిక ఏకగ్రీవైంది. రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఎన్నో అవార్డులు పిఆర్వోగా ఆయన సొంతం చేసుకున్నారు. లయన్స్ క్లబ్ ద్వారా చేపట్టే ఉచిత కంటి, వైద్య, ఆరోగ్య శిబిరాలను ప్రజల్లోకి తీసుకెళ్లి లయన్స్ క్లబ్ సేవలు పేదలకు అందించే లక్ష్యంగా కృషి చేసినట్లు పాషా తెలిపారు. తమపై నమ్మకం ఉంచి అవకాశాన్ని కల్పించిన లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జి చెన్న కిషన్ రెడ్డి, ఎల్సి ఎఫ్ ఏరియా లీడర్ సండడి నరేందర్ రెడ్డి, రామ్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వి దామోదర్ రెడ్డి, మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు, లైన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ వీర బొమ్మ భిక్షపతి, క్లబ్ పూర్వ అధ్యక్షులు, క్లబ్ సభ్యులకు పాషా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా ప్రతినిధులేక ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలు అవస్థలు

సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందుల మధ్య కొనసాగుతున్న జీవనాలు

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్



**రాజాపేట, మే 03(క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ప్రజా ప్రతినిధులు లేకపోవడం కారణంగా ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ సమస్యల మధ్య జీవనం కొనసాగిస్తున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎస్సి జిల్లా నాయకులు, నది జలాల సాధన సమితి కన్వీనర్ ఎర్రకోకుల జస్వంత్, బుడిగ జంగాల జిల్లా అధ్యక్షులు చింతల రాజు తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాలు కూడా తీరడం లేదని రోజురోజుకు సమస్యలు పెరుగుతున్నాయని తాగునీటి సమస్య పరిష్కారం జరగడంలేదని అన్నారు. పారిశుద్ధ్యం, గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు ఎదురవుతున్న చిన్నచిన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు చొరవ చూపడం లేదన్నారు. ఎర్ర గోకుల జస్వంత్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని, ఇప్పటికే పలు కారణాలవల్ల తక్కువ దిగుబడి ఎక్కువ పెట్టుబడి రైతులకు శాతంగా మారిందని మధ్య దళారీలు రైస్ మిల్లులకు నేరుగా ధాన్యం విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




భువనగిరి రూరల్ క్రైమ్:మిర్రర్ యాదాద్రి భువనగిరి జిల్లా:: భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన గుండెగల్ల ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సామాజిక వేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్ మృతుడి కుటుంబాన్ని పరమార్శించి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వాన పంట నష్టానికి రైతులకు ఆందోళన వద్దు -రావుల విద్యాసాగర్ హార్టికల్చర్ అధికారి.

నల్లగొండ(క్రైమ్ మిర్రర్):వడగండ్ల వానకు పంట నష్టం జరిగిన రైతులు ఆందోళన చెందవద్దని మునుగోడు హార్టికల్చర్ అధికారి రావూరి విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శనివారం నాంపల్లి మండలంలోని మల్లపురాజుపల్లి, పసునూరు, తుంగపాటి గౌరారం, తిరుమలగిరి, వడ్డేపల్లి, ముష్టిపల్లి గ్రామ శివారుల్లో, శుక్రవారం సాయంత్రం వచ్చిన వడగండ్లతో కురిసిన భారీ వర్షం కారణంగా, సుమారు 300 ఎకరాల దొండకాయ తోటలు, 30 ఎకరాల నిమ్మ తోటలు,10 ఎకరాలు మామిడి తోటలు, 10 ఎకరాల దోస తోటలు, 5 ఎకరాలు మునగ, ఇతర కూరగాయల సాగు 10 ఎకరాలు, వరి 20 ఎకరాల మేర నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు.. ఈ నివేదికను జిల్లా కార్యాలయానికి పంపామని, ఈ నష్టపోయిన రైతులు తమ పాస్ పుస్తకం, ఏ సర్వే నెంబర్ లో, ఏ పంట ఎంత నష్టపోయారో వాటి వివరాలు, ఏఈవో ల వద్ద నమోదు చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు.. ఈ క్షేత్ర పర్యటన కార్యక్రమంలో తుంగపాటి గౌరారం క్లస్టర్ ఏఈవో జగన్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# త్రివేణి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే తెల్లం

భద్రాచలం త్రివేణి పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల ప్రభంజనం

భద్రాద్రి కొత్తగూడెం మే 03 : త్రివేణి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎం. నిఖిల్ 587/600 మార్కులతో భద్రాచలం డివిజన్ టాప్ ప్లేస్ లో నిలిచాడు. అదేవిధంగా వై .గీతా మాధురి 583/600, ఎస్. లక్ష్మీ హాసిని 582/600 ,డి. కార్తికేయన్ 581/600 మరియు పి. వర్షిత 581/600 వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. త్రివేణి పాఠశాలలో మొత్తం పదవ తరగతి విద్యార్థులు 89 మందికి గాను 57 మందికి పైగా 500 మార్కులతో విజయ ఢంకా మోగించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్. తెల్లం వెంకటరావు టాప్ ప్లేస్ లో నిలిచిన విద్యార్థులను సన్మానించారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో టాప్ ప్లేస్ లో నిలిచిన త్రివేణి పాఠశాలకు, సహకరించిన తల్లిదండ్రులకు మరియు బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇంత అత్యధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరికి శుభాశీస్సులు అందించారు .త్రివేణి పాఠశాలలో ప్రతి సంవత్సరం పదవ తరగతి



పరీక్ష ఫలితాలలో వారి యొక్క సత్తా చాటుతున్నందుకు ,ఈ ఘనవిజయానికి చక్కటి ప్రణాళికను రూపొందిస్తున్న యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిరుపమ,ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల, అకాడమిక్ ఇన్చార్జి నరేష్ ,క్యాంపస్ ఇన్చార్జి సందీప్, సురేష్ ,తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అదుపుతప్పి లారీ బీభత్సం

చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల పట్టణంలోని భువనగిరి రోడ్డులో అదుపుతప్పిన లారీ బీభత్సం సృష్టించింది. మహారాష్ట్రకు చెందిన యం హెచ్ 38 ఎక్స్ 9707 నెంబర్ గల లారీ భువనగిరి వైపు వెళ్తూ మార్కెట్ యార్డ్ సమీపంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఆగి ఉన్న టి ఎస్06 యు ఈ 0307 నంబర్ గల







ట్రాలీ ఆటో, తోపుడు బండి ని ఢీకొట్టి వేగంగా వెళ్తుండగా స్థానికులు లారీని వెంబడించి ఐడియల్ ఫ్యాక్టరీ వద్ద ఆపి పోలీసులకు సమాచారం అందించడంతో లారీని స్వాధీనం చేసుకుని డ్రైవర్ని అదుపులోకి తీసుకుని విచారించగా ద్విచక్ర వాహనాన్ని తప్పించబోవడంతో ప్రమాదం జరిగిందని ఒప్పుకున్నట్లు సమాచారం.లారీలో డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు ఉండగా ఒకరు పారిపోగా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

# శంకర్‌పల్లి మండల కురుమ సంఘం నూతన అధ్యక్షునిగా బండమీది వెంకటయ్య



క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి: రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు కిష్టగోని సదానందం ఆధ్వర్యంలో శంకర్‌పల్లి మండలం నూతన కమిటీ అధ్యక్షునిగా బండమీది వెంకటయ్యను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ కురుమలు ఐక్యంగా ఉండి ఏక తాటికి రావాలని పిలుపునిచ్చారు. మండల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వివిధ గ్రామాల కురుమ సంఘం సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం హక్కులు గురించి అందరూ పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాపోలు నరసింహులు, బిజెపి మండల అధ్యక్షురాలు లీలావతి భయానంద్, మోకిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యం, మాజీ ఎంపీపీ నర్సింలు, వైస్ ఎంపీపీ వెంకటేష్, పిల్లిగుండ్ల ఉప సర్పంచ్ ఐలయ్య, కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మైపాల్, చందిప్ప మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒగ్గు మల్లేష్, జొన్నాడ మాజీ సర్పంచ్ ఐలయ్య, మాసానిగూడ మాజీ సర్పంచ్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు మద్దూర్ లో విద్యుత్ అంతరాయం

మద్దూర్, ఏప్రిల్ 3:- నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట వరకు అనంతరం మూడు గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలు తెలిపారు కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు స్తంభాల దగ్గర సరి చేయుట గురించి విద్యుత్ అంతారాయం నెలకొంటదని అధికారులు తెలిపారు. వినియోగదారులు అధికారులకు సహకరించాలని వారు కోరారు.

# మంత్రాల చెరువు సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువును మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. మంత్రాల తెలుగులో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఫెన్సింగ్ ధ్వంసమై ఉండటం, వీధిదీపాలు పనిచేయకపోవడం, చెరువులో గుర్రపుడెక్క ఉండటం వంటి సమస్యలను గుర్తించారు. చెరువు కొంత భాగం ఎండిపోయినందున పూడికతీత పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పై సమస్యలన్నింటినీ 15 రోజుల్లోపూ పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మరియు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్, డి ఈ, పలువురు నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 13వ డివిజన్ సన్ షైన్ వ్యాలీ కాలనీలో పర్యటించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. కాలని వాసులతో కలిసి రోడ్లను పరిశీలించారు.



# కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన ఎందుకు చేయలేదు?

- తెలంగాణాలో కులగణన సర్వే పారదర్శకంగా లేదు
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి: మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణన,కులగణన చేపట్టాలని నిర్ణయస్తే కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేయడం వల్లే సాధ్యం అయిందని అది కాంగ్రెస్ విజయం అని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. బ్రిటిష్ పాలనలో 1931 లో కుల గణన జరిగిన తర్వాత పదహారేళ్లకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అరవై ఏళ్ళు దేశాన్ని ఏకచత్రాదిపత్యంగా పాలించి అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన ఎందుకు చేయలేదని ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండగానే కులగణన చేయాలని డిమాండ్ చేయడం రాజకీయ అవకాశవాదం కాదా అని ప్రశ్నించారు.తెలంగాణా రాష్ట్రములో కుల గణన చేశామని దీనినే కేంద్ర ప్రభుత్వం నమూనాగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించడం విడ్డురంగా ఉందని అన్నారు.తెలంగాణాలో ముఖ్యమంత్రి చేయించిన సర్వే తప్పుడు సర్వే అని తెలంగాణాలో ఒక్క క్రైస్తవ కుటుంబం కూడా ఉందని కులగణన సర్వేలో తేలకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని



అన్నారు.తెలంగాణాలో ఒక్క క్రైస్తవ కుటుంబం లేనప్పుడు కొత్తగా నిర్మించే చర్చిలకు ఎందుకు అనుమతి ఇస్తున్నారని గతంలో ఉన్న చర్చిల యొక్క ఆస్తులను ఎందుకు ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవడం లేదని అన్నారు. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణన, కులగణన పారదర్శకంగా ఉంటుందని దీనిద్వారా స్వదేశీయులు ఎవరు అక్రమంగా దేశంలోకి ప్రవేశించి దొంగ ఆధారాలతో స్థిరపడ్డ విదేశీయులు ఎవరో కుడా గుర్తించవచ్చని అన్నారు. వేలమంది రోహింగ్యాలకు ఎవరు ఆశ్రమం ఇస్తున్నారో వారు ఎన్నేళ్లుగా ఇక్కడే ఉంటున్నారో మొత్తం లెక్కలు పక్కాగా ఉంటాయని అన్నారు. తెలంగాణా ప్రభుత్వం చేసిన కులగణన పారదర్శకంగా లేనందున కాంగ్రెస్ చేసిన సూచనలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే పారదర్శకంగా ఉంటే కులాలవారీగా ఎంత జనాభా ఉందనేది ఎందుకు చెప్పలేదని సర్వే పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ వేసి తెలంగాణా ప్రజలను మోసం చేసింది అన్నారు.హిందువులకు సంబందించిన గుళ్ళు గోపురాలు భూములు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి ప్రభుత్వం తీసుకున్నప్పుడు మసీదులను, చర్చీలను ప్రభుత్వ ఆధీనంలోకి ఎందుకు తీసుకోలేదని సెక్యూలరిజం అంటే ఇదేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు వస్తుంది

- అధికంగా ఉన్న బీసీలకు పూర్తి న్యాయం చేకూరే అవకాశం ఉంది
- జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



కూకట్ పల్లి, మే 03 (క్రైమ్ మిర్రర్) : కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం లేదంటే కులగణన పై తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక ఘట్టం అని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. మోదీ ప్రభుత్వ చారిత్రాత్మక కుల గణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణలో భాగంగా కుల గణన నిర్ణయం సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న ప్రత్యేకించి బీసీలకు సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి, దేశ సామాజిక బలాన్ని బలోపేతం చేసే దిశగా గొప్ప ముందడుగు అని అన్నారు..చరిత్రలో చివరిసారిగా కుల గణన 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించింది. అప్పటి నుండి, షెడ్యూల్డ్ కులాలు, గిరిజనాల గణన తప్ప, ఇతర కులాలపై అధికారిక గణన జరగలేదు. వాస్తవిక డేటా లేకపోవడం వల్ల అనేక దశాబ్దాలుగా ఓ బి సి లు సహా అనేక వర్గాలకు సరైన విధానాలు రూపొందించడంలో అంతరాయం ఏర్పడింది. 94 ఏళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు, నిదర్శనం. కుల గణనపై కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాల ద్వంద్వ వైఖరిని ప్రజలకు తెలియజేయడం అవసరం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరచుగా కుల గణనను రాజకీయ నినాదంగా వాడింది. అధికారంలో ఉన్నప్పుడు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి కుల గణన చేపట్టడంలో విఫలమైంది. 2010లో యూపీఏ హయాంలో కేవలం సర్వే మాత్రమే నిర్వహించి, సేకరించిన డేటాను పూర్తిగా విడుదల చేయలేదు. పారదర్శకత లేకుండా వ్యవహరించారు. ఎన్డీఏ ప్రభుత్వ దృష్టికోణం స్పష్టంగా ఉంది %-% వాస్తవిక డేటా ఆధారంగా సంక్షేమ పథకాలు రూపొందించాలి, సామాజిక న్యాయం కల్పించాలి. కుల గణన ద్వారా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా విధానాలు రూపొందించేందుకు అవకాశం ఉంటుంది. అవసరమైన వర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం, వనరుల పంపిణీ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ చేసినట్టు అయోమయం, విభజన కలిగించే ప్రయత్నాలు బీజేపీ చేయదు. ఐక్యత, పారదర్శకత, అందరికీ అభివృద్ధే మా లక్ష్యం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10% రిజర్వేషన్ అమలు చేసి, సామాజిక సమరసతను కాపాడిన ఘనత మోదీ ప్రభుత్వదే అని అన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం చారిత్రాత్మకమైనది, ధైర్యమైనది. ఇది వెనుకబడిన వర్గాలను శక్తివంతం చేస్తుంది, దేశ సామాజిక, ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వార్థం, నిర్లక్ష్యాన్ని ప్రజలకు బహిర్గతం చేస్తుంది. అన్ని రాజకీయ పార్టీలూ దేశ నిర్మాణ దృక్పథంతో ఈ నిర్ణయానికి మద్దతివ్వాలని కోరారు.

# ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టిన పెద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తుంది

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, మే 03 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకమైనా పేద మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకొని అమలు చేస్తున్నదేనని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో మన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కోట్ల మందికి సన్న బియ్యం అందించడం గొప్ప సాహసోపేత నిర్ణయం అని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని బేగంపేట ప్రకాష్ నగర్ లో శనివారం విశాల్ సుదం కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో రమేష్ సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా భావిస్తూ ప్రభుత్వ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు దగ్గర్నుంచి కులగణన



చేపట్టడం వరకు రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, టోచర్, నర్సింగ్ రావు, అరుణ్, పర్వేజ్, మోయిజ్, కరుణాకర్, బాల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాంబరాజు రవి జయంతి

**కీఎశేవ సాంబరాజు రవి చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని జరుపుకున్న టి ఆర్ ఆర్ ఎస్ నాయకులు**

**మేడ్చల్ మల్కాజిగిరి, మే 03(క్రైమ్ మిర్రర్):** సాంబరాజు రవి మృతి టిఆర్ ఆర్ ఎస్ కు తీరని లోటని సాంబరాజు రవి ఆశయాలను కొనసాగిస్తామని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్ అన్నారు, శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ లోని ధోబి ఘాట్ చాకలి ఐలమ్మ కాలనీలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీఎశేవ సాంబరాజు రవి చిత్రపటానికి పూలమాల వేసి 41వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ మాట్లాడుతూ ఆర్ఎంపి డాక్టర్ గా సమాజానికి సేవలందిస్తూ,టీ ఆర్ ఆర్ ఎస్ లో అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా తనదైన పాత్ర పోషించడమే కాకుండా అందరి మన్ననలను చురగొన్న మంచికి మారుపేరు రవన్న. ఆయన చేసిన సేవలను ఈసందర్భంగా నాయకులు గుర్తుచేసుకుంటూ ఆయనలా నేటి యువత రజక సమాజం కోసం పనిచేయాలని



కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర యూత్ మీడియా సెక్రటరీ రాపర్తి అజయ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు మైలారం జనార్ధన్,కాప్ర మండల అధ్యక్షులు పొలాస సాయికుమార్, జవహర్ నగర్ అధ్యక్షులు సిహెచ్ యాదగిరి,అలుగునూరి సుభాష్,అలుగునూరి శోభన్ బాబు,మెంతెం మధు, ఇటిక్యాల సిద్దయ్య, సి హెచ్.సత్యయ్య , వి.రమేష్, కృష్ణ, సత్యనారాయణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికులకు అండగా టీఎస్ఈఈయు 327 యూనియన్ : సురేష్ కుమార్

**327 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ప్రతి ఒక ఉద్యోగికి ప్రభుత్వం పెన్షన్ అందజేయాలి అని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిస్కాం ప్రెసిడెంట్ ఏం సురేష్ కుమార్ అన్నారు. మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 327 యూనియన్ మునుగోడు సెక్షన్ లీడర్ పెరుమాల్ల నరసింహ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బారి ర్యాలీ నిర్వహించారు..విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఐఎన్టియుసి, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిస్కాం ప్రెసిడెంట్ ఏం సురేష్ కుమార్ పాల్గొని యూనియన్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు..విద్యుత్ కార్మికులు ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలు సాధన కోసం 327 యూనియన్ పని చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరు యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.కళాకారులు వనం లింగయ్య, రడం నర్సింగ్ రావు, పెరుమాల్ల నరసింహ పాడిన పాటలకు ఆకర్షించాయి..నల్గొండ డివిజన్ ప్రెసిడెంట్ కే సమ్మిరెడ్డి మాట్లాడుతూ..విద్యుత్ ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేయాలని ప్రభుత్వాని కోరారు..జిల్లా సెక్రటరీ పాండు,






డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకరయ్య,సెక్షన్ లీడర్ పెరుమాళ్ళ నరసింహ,సిహెచ్ నాగయ్య స్వామి రెడ్డి ,వెంకటరమణ భిక్షమయ్య,ముత్యం,వెంకట నరసింహ, వరప్రసాద్,మోహన్ రెడ్డి,అనిల్,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

**రూ.15 లక్షల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, మే 03 (క్రైమ్ మిర్రర్) :** స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని శోభనా కాలనీలో ఉన్న అరబ్బా బాబా దర్గాలో ఉన్న స్మశాన వాటికకు రూ.15 లక్షల నిధులతో అభివృద్ధి పనులను దర్గా మత పెద్దలతో, దర్గా కమిటీ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గత నెలలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్ని స్మశానవాటికలు పరిశీలించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, అందులో భాగంగా 15 లక్షల రూపాయల నిధులతో పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ యూసుఫ్, సల్లావుద్దీన్ ఎండీ వహీద్ షేక్, సమద్, మతిన్, సలీం, వజీద్, సయ్యద్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో క్రమశిక్షణ కు విబిఎస్ ఎంతగానో ఉపయోగపడుతుంది

**పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రారెడ్డి**

**కూకట్ పల్లి, మే 03 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్లోని ఫిలడెల్ఫియా ప్రార్థన మందిరంలో పది రోజులపాటు వి.బి.ఎస్ , సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన ర్యాలీలో పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి పాల్గొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, మంచి క్రమశిక్షణ, మంచి అలవాట్లు, దేవుని యందు భక్తి, తల్లిదండ్రులకు విధేయత, సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చేటువంటి విద్యార్థులుగా మంచి క్రమం నేర్చుకోవడానికి విబిఎస్ ఎంతగానో ఉపయోగపడుతుందని పిల్లలకు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక సంఘకాపరి పాస్టర్ సల్మాన్, నాయకులు తెట్టెబావి ఆనంద్, సంఘపెద్దలు ఇజ్రాయిల్, రాజ్ కుమార్, బాలకృష్ణారెడ్డి, ప్రసంగి, ప్రేమయ్య, దయాకర్, కోర్నేలు, కల్పన తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మిక మహిళలను బహిష్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ తాళ్ళ రాంపూర్ గ్రామంలో గీత కార్మికుల కుటుంబాలకు చెందిన మహిళలను శ్రీరామనవమి రోజున గుడిలోకి రాకుండా సాంఘిక బహిష్కరించిన గ్రామ అభివృద్ధి కమిటీల పై చర్యలు తీసుకోవాలని గీత పనివారల జిల్లా నాయకులు తొొట్ల ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన గీత పనివారల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సాంఘిక బహిష్కరణ చేసిన 100 మంది పైగా మహిళల కుటుంబాలకు చెందిన ఈతవన%శీ% చెట్లను తగలబెట్టారని మండిపడ్డారు. ఆర్థికంగా నష్టపోయిన వారిని గుర్తించి తక్షణ నష్టపరిహారం ఇవ్వాలని,గ్రామ అభివృద్ధి కమిటీ పై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జరిగిన సంఘటనలపై గీత పనివారాల సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ నేతృత్వంలో రాష్ట్ర మంత్రులను కలిసి వినతి పత్రం అందజేశారని ఆయన తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు తక్షణ స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గీత పనివారల సంఘం నాయకులు రామచంద్రు మల్లయ్య ఉపేందర్ శ్రీనివాసు రంగయ్య అవిలయ్య చంద్రమౌళి లింగయ్య వీరన్న పాల్గొన్నారు.

## శ్రమశక్తి అవార్డు గ్రహిత కొండ ఆనంద్‌రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ దాత్రి కాలనీకి చెందిన కొండ ఆనంద్‌రెడ్డికి కార్మిక దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో శ్రమశక్తి అవార్డు లభించింది. ఈ మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ శనివారం కొండ ఆనంద్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఆనంద్‌రెడ్డి హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డులో ఎన్నో సేవలు చేసినందుకు గాను ఆయన శ్రమను గుర్తించి అవార్డు ఇవ్వడం జరిగిందని అభినందించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, నాయకులు సురేష్ గౌడ్, సంగారెడ్డి, రాంప్రసాద్, హరీష్ గౌడ్, సాయి మాలిక్, తదితరులు పాల్గొన్నారు.





# ముగిసిన మోటకొండూరు ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్

- ప్రథమ బహుమతి సొంతం చేసుకున్న మోటకొండూర్ లెవెన్ వారియర్స్
- ముఖ్య అతిథిగా ఎస్వోటీ అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహా రెడ్డి
- గెలుపొందిన మొదటి నగదు 31వేలు, శిల్డ్ అందజేత

**మోటకొండూర్ క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** మోటకొండూరు మండల కేంద్రంలో ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఎం.డి, చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చామల బాను చందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత నెల 20 తారీఖున నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో 22 టీములకు పాల్గొన్నాయి. శనివారం ఫైనల్ కు చేరిన టీమ్ లు మాటూరు టీం,,మోటాకొండూర్ లెవెన్ వారియర్స్ చేరుకోగా మోట కొండూరు లెవెన్ వారియర్స్ విజయం సాధించింది.మొదటి బహుమతి మోటా కొండూరు లెవెన్ వారియర్స్ కు 31వేలు, రెండవ బహుమతి మాటూరు టీం 21వేలు నగదు బహుమతి, షీల్డ్ ఎస్ఓటి అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం పి ఎల్ టోర్నమెంట్ ఏర్పాటుచేసిన చామల భానుచందర్ రెడ్డిని అభినందించారు. మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేయాలని యువతను చైతన్య పరుస్తూ ముందుకు వెళ్లాలని కోరారు.గెలుపు ఓటములు సహజమని,యుతవ సన్మార్గం లో నడవాలంటే మీరే దిక్సూచిగా వ్యవహరించాలి వారి తల్లి తండ్రుల పాత్ర ఎంతో అవసరం అని గంజాయి, డ్రగ్స్ , ఆన్ లైన్ బెట్టింగ్స్



ఆడి నిండు ప్రాణాలు బలిచేసుకోవద్దని యువతకు సందేశం యిచ్చారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్, ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి, చామల ఫౌండేషన్ చైర్మన్ చామల ఉదయ్ చందర్ రెడ్డి, చామల సురేష్ రెడ్డి , క్రీడల ఆర్గనైజర్ లు కర్రె ప్రవీణ్, శ్రీకాంత్, పృద్వి, మహేష్, ప్రదీప్, భీమర్జున్, విజయ రెడ్డి, ఇలియాజ్,అవినాష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు రూట్ మ్యాప్

- సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తూనే మహిళలు, యువతకు పదవుల్లో పెద్దపీట
- ఇకపై పార్టీ కమిటీలే అన్ని నిర్ణయాల్లో కీలక పాత్ర వహిస్తాయని వెల్లడి
- పదేళ్లపాటు సైనికుల్లా పనిచేసిన వారికే పదవులు
- రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలని, ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపు
- రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ స్పష్టం



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 03:** కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పీసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేసేందుకు అగ్రనాయకత్వం రూట్ మ్యాప్ ను ఖరారు చేసిందని రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ స్పష్టం చేశారు. శనివారం నాడు నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయి క్రిష్ణ గార్డెన్ లో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేషాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మాజీ జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్లా వరప్రసాద్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ.. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పీసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేసేందుకు అగ్రనాయకత్వం రూట్ మ్యాప్ ను ఖరారు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తూనే మహిళలు, యువతకు పదవుల్లో పెద్దపీట వేయాలని అధిష్ఠానం నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇకపై పార్టీ కమిటీలే అన్ని నిర్ణయాల్లో కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పదేళ్లపాటు సైనికుల్లా పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు పదవులు ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించిందని కార్యకర్తలకు చెప్పారు. మహిళలకు, యువతకు ప్రాధాన్యం పెంచాలని సూచించారని చెప్పారు. కాంగ్రెస్ మండల, బ్లాక్, అధ్యక్ష పదవుల్లో సీనియర్లకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. మండల, బ్లాక్ కమిటీలే ఇకపై పార్టీలో క్రియాశీలక పాత్ర వహిస్తాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలు చేపట్టిందని చెప్పారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్ళాలని కార్యకర్తలు సూచించారు. మే 13 నుంచి



20 వరకు మండల స్థాయి సమావేశాలు ఉంటాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలని.. ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ అన్ని మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తాటి ముంజల వ్యాపారులను ఎక్సైజ్ పోలీసులు టార్గెట్

- ఎక్సైజ్ పోలీసుల ఆగడాలకు అడ్డే లేదు
- అనుమతి ఉందా అంటూ 5వేలు డిమాండ్





**సంస్థాన్ నారాయణపుర్, మే 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో ఎక్సైజ్ పోలీసుల ఆగడాలకు అడ్డే లేకుండా పోయింది తాటి ముంజలు అమ్ముకునే వ్యాపారులపై టార్గెట్ చేస్తూ తాటి ముంజలు లోడు చేసుకొని సదురు వ్యక్తి ఇంటిదగ్గర ఆపగా అనుమతి ఉందా ఎక్కడి నుంచి తెచ్చావని అని బెదిరింపులకు గురిచేసి 5000 రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేయడంతో వెంటనే తాటి ముంజలు అమ్ముకునే వ్యక్తి నా దగ్గర అన్ని డబ్బులు లేవు సార్ 2000 ఇస్తానని తెలపడంతో 17వేల రూపాయలు ఫోన్ పే చేయగా మిగతా 300 నగదు రూపంలో చెల్లించడం జరిగింది. అనంతరం అవి తీసుకున్న తర్వాత రేపు ఉదయం హైదరాబాదుకు మా వాళ్లను పంపిస్తాను సిఐ,ఎస్ఐ కానిస్టేబుల్ లను కలుపుకొని అందరికీ ఐదుగురికి ఐదు డజన్ల ముంజలు కొట్టి పంపాలని హుకుం జారీ చేసిన ఆడియో రికార్డ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఇలా ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీస్ అధికారులు కష్టపడి జీవనం సాగించుకునే వారికి ఇలా టార్గెట్ చేయడం కరెక్టు కాదని అంటున్నారు

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి

- రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను చేపడుతున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివసాయినగర్, తిరుమల హిల్స్ కాలనీలో 1.30 కోట్లతో మంజూరైన పనుల కాపీని అందించారు. అభివృద్దే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. అదే విధంగా ఈ మధ్యకాలంలో బీసీ రిజర్వేషన్ కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కాలనీల వాసులు అందరూ ప్రశంసిస్తూ సన్మానించారు. ఎల్లవేళలా తమకు అండగా ఉండాలని, ఎల్లప్పుడూ వారి సహాయ సహకారాలు కాలనీ వాసులకు ఉండాలని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే కాలనీ వాసులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకుండా తనవంతు కృషి చేస్తూ అభివృద్ధి పనులకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందడం, రాష్ట్రపతికి ఆమోదం కోసం గవర్నర్‌ను కలవడం శు భపరిణామం అని తిరుమల హిల్స్ ప్రెసిడెంట్ నల్లగొప్పుల హరీష్‌గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్, సురేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్, మాజీ ఎంపిటీసీ భోగాల శ్రీనివాస్, రాజారాం, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ పునర్నిర్మాణం ప్రారంభమైంది

- ప్రజల ఆశయాలకు న్యాయం జరుగుతోంది
- గత పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో దాగ పడ్డ తెలంగాణ
- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి



**కూకట్ పల్లి, మే 03 (క్రైమ్ మిర్రర్) :** నీళ్ళు, నిధులు, నియామకాలు అంటూ ఉద్యమం ప్రారంభించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ ప్రజలు గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మోసపోయారని కాంగ్రెస్ యువనేత గాదె శివ చౌదరి ఆరోపించారు. ఉద్యమ విరసం కోల్పోయిన రాష్ట్రాన్ని పునః నిర్మించేందుకు ప్రజలు కాంగ్రెస్‌కు తిరిగి మద్దతిచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకవైపు అప్పులు తీర్చుకుంటూనే, మరోవైపు 'రైజింగ్ తెలంగాణ' పేరుతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులు రాష్ట్రంపై ఆసక్తి చూపుతూ పెట్టుబడులు పెడుతున్నారని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ఉన్న నమ్మకమే కారణమని వ్యాఖ్యానించారు. ప్రజా పాలనలో భాగంగా పేదలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతున్నాయని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కలుగుతున్నాయని చెప్పారు. మహిళల సాధికారత కోసం మధ్యతరగతి పరిశ్రమలకు ప్రోత్సాహం, పెట్రోలు బంకుల ఏర్పాటుకు రుణాల మంజూరు జరుగుతోందని వివరించారు. యువత కోసం 'రాజీవ్ యువ వికాసం' కింద రూ. 4 లక్షల వరకు రుణాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణం ద్వారా తెలంగాణ ప్రపంచ స్థాయిలో పోటీ పడే స్థాయికి వెళ్ళుతోందన్నారు. రా కదిలిరా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగమవుదాం అంటూ ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జాజాల రుద్రకుమార్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఈ నెల 21వ తేదీన జరుగుతున్న దేశవ్యాయప్త సార్వతిక సమ్మెను విజయవంతం చేసేందుకు కార్మికులంతా సంఘటితం కావాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ అన్నారు. రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ రైల్వే స్టేషన్ మాస్టర్ సాకేత్‌ను కలిసి సమ్మె నోటీసులు ఇస్తూ ఫ్లెక్సీలు ప్రదర్శన నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌత్ సెంట్రల్ రైల్వేలో కూడా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు బోనసు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదన్నారు. అందువల్ల వీటి పరిష్కారం కోసం రైల్వే కార్మికులు సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వేలోని అన్ని విభాగాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని రైల్వే ప్రయాణికులకు భద్రత పెంచాలని, రైల్వే ఉద్యోగులకు సురక్షితమైన పని పరిస్థితులు కల్పించాలని, భారతీయ రైల్వే ప్రైవేటీకరణను ఆపాలని, ప్యాసింజర్ రైళ్లు పెంచాలని, ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో పేపర్స్ క్లాసులు, జనరల్ కంపార్ట్మెంట్స్ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జి.ఎం.కురుమయ్య, రాజేంద్రనగర్ మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బచ్చలకూర స్వామి, రాజేంద్రనగర్ మండలం ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కాలే రాజు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి జి.ఎం.చైతన్య, సీఐటీయూ నాయకులు యాదయ్య, సాయినాథ్, పండివార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

